తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
24.02.2025 | పేజీలు : 08
Follow :

# అక్షరమే హరికృష్ణ ఆయుధం



## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) : అక్షరమే ఆయుధంగా అక్షర సేద్యం చేస్తున్న వ్యక్తిగా మీ ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణకు అండగా నిలిచి ఈ ఎన్నికల్లో ఆశీర్వదించాలని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరికృష్ణ కోరారు. ఆదివారం రాత్రి కరీంనగర్‌లోని జ్యోతిరావు పూలే మైదనాంలో పట్టభద్రుల సింహగర్జన పేరున సభ జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ... సమాజం పై పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులకు ఈ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలన్నారు. ప్రసన్న హరికృష్ణ మీ అందరి కుటుంబ సభ్యుడని, సమాజం పట్ల, పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తి అని వెల్లడించారు. పట్టభద్రుల సమస్యల పై ఎవరికి అవగాహన ఉందో, ఎవరికి స్పష్టత ఉందో అన్న విషయాన్ని గుర్తించి వారికి ఓటు వేయండని ఆయన కోరారు. మీరందరు గ్రాడ్యుయేట్స్ మీకు మీ సమస్యలు ఏమిటో తెలుసు ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. గత 19 సంవత్సరాల అసిస్టేంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి పట్టభద్రులకు సరైన న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఈ ఎన్నికల బరిలో నిలిచి మీ ముందుకు వచ్చాను. నిరుద్యోగుల సమస్యల పై స్పష్టత, అవగాహన ఉన్న వ్యక్తిగా, పది లక్షల స్టూడెంట్స్‌తో అనుబంధం పెంచుకున్న వ్యక్తిగా, రాష్ట్రంలో నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ రావాడానికి కృషి చేసేన వ్యక్తిగా తనకు ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలల్లో తొలి సారిగా ముఖ్యమంత్రి

మిగతా 2లో..



# భక్తులకు ఇబ్బందులు కలగొద్దు

## మహాశివరాత్రి జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రతినిధి,వేములవాడ, ఫిబ్రవరి 23 (జనంసాక్షి)** రాజన్న భక్తులకు శీఘ్ర దర్శనం కలిగేలా మహా శివరాత్రి జాతర ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.ఆదివారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దక్షిణ కాశీగా పేరుగాంచిన తెలంగాణ ప్రజల ఇలవేల్పు వేములవాడ రాజన్న ఆలయం ఈనెల 25,26,27 తేదీలలో జరిగే మహా శివరాత్రి జాతర ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులతో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు,గుడి చెరువు వద్దనున్న మైదానంలో ఏర్పాట్లు, శివార్చన స్టేజ్,ధర్మగుండం, క్యూ లైన్ లను పరిశీలించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రం నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ఈ జాతరకు తరలి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు.భక్తులకు చలవ పందిళ్ళు, త్రాగు నీటి వసతి, ఏర్పాటు చేయాలని సూచించారు.




# ఏఐఎఫ్‌టీయూ మహాసభలు ప్రారంభం

గోదావరిఖని, జనంసాక్షి:
ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ మహాసభలు ఆదివారం నిర్వహించారు.ఆదివారం మహాసభలను రాష్ట్ర అధ్యక్షులు అనసూయ జెండాఆవిష్కరణ చేసి ప్రారంభించారు.మహాసభలు గోదావరిఖనిలోని రాజ్యలక్ష్మీ గార్డెన్‌తో ప్రారంభమయ్యాయి.ఫ్రొపెసర్ లక్షినారాయణ, అంబటి నాగయ్య (తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు), అరుణోదయ నాయకురాలు విమలక్క, రైతుకూలీ సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి, మాతంగి రాయమల్లు, టీ రత్నకుమార్, మేకల పోచమల్లు, రాములు, మల్లేశం, లావణ్య, వెల్తురు సదానందం తదితరులు పాల్గొన్నారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తూ పోరాటాలు కొనసాగించాలాన్నారు.దేశంలో కార్మికుల హక్కులన్నీ

మిగతా 2లో..

## ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకునేందుకు

# నిర్విరామంగా కృషి చేయాలి

**మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో రాత్రి బస నిర్వహించి, పిల్లలతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,ఫిబ్రవరి 23(జనంసాక్షి) : ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిర్విరామంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకళాశాల (బాలురు) లో నైట్ హాల్ట్ నిర్వహించారు. గురుకులంలో చదువుతున్న పిల్లలతో కలెక్టర్ (ముఖాముఖి) ఇంటరాక్ట్ అయ్యారు. గురుకులంలో అందిస్తున్న భోజనం నాణ్యత, విద్య, ఇతర వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పరీక్షలకు అనుకూలంగా తయారు చేసినటువంటి ప్రణాళికను పరిశీ లించి, పరీక్షల సమయంలో ధైర్యంగా ఉండాల ని విద్యార్థులకు ఆయన సూచించారు.అనంతరం పిల్లలతో కలిసి జిల్లా కలెక్టర్ (భోజనం)డిన్నర్ చేసి, విద్యార్థులకు అందించే భోజన నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ మెనూ తూ. చ తప్పకుండా పాటించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులతో కలిసి శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ హాస్టల్లోనే నిద్రించారు.అంతకు ముందు మంథని లోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి, డ్యూటీ డాక్టర్లు అందుబాటులో ఉన్నారో లేదో తెలుసుకున్నారుగురుకులం ప్రిన్సిపాల్ వి.శ్రీనాథ్, ఉపాధ్యాయ సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజావాణి కార్యక్రమం రద్దు**

కలెక్టరేట్లో నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు.ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి

# నరేందర్‌రెడ్డి ని గెలిపించండి

**తెలంగాణ జన సమితి రాష్ట్రప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు**



**హుజురాబాద్(జనంసాక్షి) :**గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రె అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి తెలంగాణ జన సమితి పార్టీ మద్దతు ప్రకటించి ప్రచారం చేస్తున్నట్లు టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు తెలిపారు. ఆదివారం ముక్కెర రాజు విలేకరులతో మాట్లాడుతూ... ప్రజాస్వామిక వాదులు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.బీఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులకు గత పదేళ్లుగా న్యాయం చేయలేకనే నేడు పోటీలోంచి తప్పుకుందని ఆయన అన్నారు. మహిళ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి మోరె గణేష్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కర్రె సతీష్ యాదవ్, యువజన సమితి నాయకులు పల్లెర్ల శ్రీనివాస్,జిల్లా నాయకులు సయ్యద్, పర్లపెల్లి శ్రీలత,అనిల్, శ్యాం,తీర్థాల కుమార్, జంపన్న, శ్రీకాంత్, ప్రభాస్, కుమార్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రపురిలో మంత్రముగ్ధం

# పంచ శివాలయాలు

**శివరాత్రికి ముస్తాబవుతున్న ఓంకారేశ్వర, భిక్షేశ్వర, శీలేశ్వర - సిద్దేశ్వర, గౌతమేశ్వర స్వామి ఆలయాలు**

**దక్షిణ భారతదేశంలోనే పశ్చిమముఖంగా వెలిసిన ఏకైక శివలింగం**

**మంథని, (జనంసాక్షి) :** మహా శివరాత్రి పర్వదినమున పురస్కరించుకొని మంథని పట్టణంలోని శివాలయాలను అందంగా అలంకరిస్తున్నారు. ఈనెల 26న మహా శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన మంత్రపురి లోని శ్రీ ఓంకారేశ్వర, శ్రీ భిక్షేశ్వర, శ్రీ శీలేశ్వర - సిద్దేశ్వర, శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయాల్లో నిర్వహించబడే శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. పంచ ముఖాలు కలిగిన భోళా శంకరునికి మంత్రపురిలో ఐదు శివాలయాలు వందల సంవత్సరాలుగా ఎంతో ప్రసిద్ధిగాంచాయి. ముఖ్యంగా తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ భిక్షేశ్వర స్వామి దేవాలయంలో పశ్చిమ ముఖంలో వెలసిన శ్రీ భిక్షేశ్వర స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. కాశీ తర్వాత పశ్చిమ ముఖద్వారంగా వెలసిన ఏకైక శివ లింగంగా శ్రీ భిక్షేశ్వర స్వామి దేవాలయం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. శ్రీ భిక్షేశ్వర స్వామి భక్తులకు భిక్ష పెట్టేవాడుగా చెప్పబడుతుంది. గతంలో బోడగుడిగా పిలువబడే శ్రీ భిక్షేశ్వర దేవాలయానికి కీర్తిశేషులు మహావాది విస్సయ్య కుమారుడు నరసయ్య శిఖరాన్ని కట్టించారు.

మిగతా 2లో..



## శివదీక్ష సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన

వేములవాడ(జనంసాక్షి):నేడు శివదీక్ష స్వాములతో నగర సంకీర్తన చేయనున్నట్లు తెలిపారు.రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎంతో భక్తిశ్రద్ధలతో మండల దీక్ష స్వీకరించిన శివ స్వాములు అలాగే భక్తులు స్థానిక భీమేశ్వర ఆలయం నుండి మొదలుకొని పట్టణ పురవీధుల గుండా తిరిగి నటరాజ స్వామి విగ్రహం వరకు నగర సంకీర్తన నిర్వహించనున్నట్లు శివ దీక్ష సేవా సమితి ట్రస్ట్ అధ్యక్షులు చేపూరి రవీందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. శివదీక్ష స్వాములు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు ట్రస్టు గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్, అధ్యక్షులు చేపూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి సామ వీర రమణయ్య , కోశాధికారి రాపల్లి శ్రీధర్ సత్రం నిర్వహణ అధికారి గుంటి కనకయ్య తో పాటు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో బాధ్యతలు చేపట్టిన మహాశివరాత్రి ఉత్సవ కమిటీ



వేములవాడ(జనంసాక్షి):మహాశివరాత్రి జాతర సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ కమిటీని నియామకం చేసింది,ఈ నేపథ్యంలో ఆదివారం 29 మందితో కూడిన ఉత్సవ కమిటీ సభ్యులు స్వామి వారిని దర్శించుకొని బాధ్యతలు చేపట్టిన అనంతరం చైర్మన్ గెస్ట్ హౌస్ లో ఈఓ కె.వినోద్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర కు వచ్చే భక్తుల సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. కమిటీ సభ్యులు అనుముల చంద్రం, వడ్డేపల్లి వెంకట రమణ,కే.రాజిరెడ్డి,సి.విజయలక్ష్మి, సాగరం వెంకటస్వామి, పాత సత్యలక్ష్మీ, కూరగాయల కొమురయ్య,సంద్రగిరి శ్రీని వాస్, నాంపల్లి శ్రీనివాస్, పులి రాంబాబు, తూము సంతోష్ , వకులాభరణం శ్రీనివాస్ ,పిల్లి కనకయ్య,సంగ స్వామి ,జగన్మోహన్ రెడ్డి , చేపూరి గంగయ్య ,చింతపటి రామస్వామి ,కాయతి నాగరాజు ,తొట్ల అంజయ్య ,ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ధర్న మల్లేశం ,ఒలిమినేని నిత్యానం దరావు, గొట్టే ప్రభాకర్ ,,బుస్సా దశరథం,తాటికొండ పవన్, ముప్పిడి శ్రీధర్, సుగూరి లక్ష్మి , తోట లహరి, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించండి

వేములవాడ(జనంసాక్షి):పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి ని గెలిపించాలని మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ తెలిపారు. వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ఆదివారం రోజు పట్టభద్రుల దగ్గరికి వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటో నెంబర్ వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో ఇబ్బంది పడ్డారని, రాష్ట్రంలో మార్పు రావాలని కోరుకోవడం తో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించడంతో పాటు 55 వేల ఉద్యోగాలు సంవత్సర కాలంలో భర్తీ చేపట్టడం జరిగిందని, టీచర్లకు ప్రమోషన్ తో పాటు మెగా డీఎస్సీ నిర్వహించి పదివేల టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుడిసె శంకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు వినోద్ అబ్బాస్ ,ఆనంద్ ,అచ్యుత్ పాల్గొన్నారు.



# ఆ దేవుని ఆశీస్సులు , పట్టభద్రుల ఓటర్ల దీవెనలతో ప్రమాదం నుండి క్షేమంగా బయటపడ్డాను

### ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 23 (జనంసాక్షి)

శనివారం నాకు కోరుట్ల బ్రిడ్జి సాయిబాబా గుడి వద్ద యాక్సిడెంట్ అయిన విషయం అందరికి తెలిసిందే, నా ఆరోగ్య పరిస్థితి పూర్తి నిలకడగా ఉందని ఎవరు ఆందోళన చెందవద్దని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. ఆదివారం రోజు కరీంనగర్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో మీడియా సమావేశం నిర్వహించారు. దేవుని ఆశీస్సులు, గ్రాడ్యుయేట్ ఓటర్ల దీవెనలతో ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడ్డానని చెప్పారు. ఫోన్లో అందుబాటులో లేకపోతున్నానని ఈ



విషయాన్ని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు అండగా ఉండాలని కోరారు. పూర్తిగా కోలుకున్న వెంటనే అందరిని నేరుగా వచ్చి కలుస్తానని, ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి తన విజయానికి కృషి చేయాలని అన్నారు.



## మొక్కల వితరణ

కథలాపూర్(జనంసాక్షి):జగిత్యాల జిల్లా కథలా పూర్ మండల తాండ్రియాల గ్రామంలో ఈరోజు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం ఆవరణంలో మరియు గుట్ట క్రింద నుండీ మెట్ల మార్గం లో గుట్ట పైన వరకు ఇరువైపూల వివిధ రకాల 100 మొక్కలు వితరణ చేసి నాటించిన జుపాక రత్నాకర్ మాజీ సర్పంచ్ మరియు ఆలయ చైర్మన్ గడిలా గంగ ప్రసాద్, వీడిసి చైర్మన్ దేశవేణి గంగాధర్,బాల్క సంజీవ్, జక్కని ప్రసాద్, కాసారపు జెలందర్,చిర్లవంచ మహేష్, అసరి సంజీవ్, మగ్రి పెల్లి శ్రీనివాస్, ఊర్మల చారి,అల్లూరి జనార్దన్ రెడ్డి, జీరా అజయ్,ఆలయ అర్చకులు కొమురం సీతారామ చారి తదితరులు పాల్గొన్నారు.

## 25న బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం..

గోదావరిఖని, జనంసాక్షి:రామగుండం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్దాయి సమావేశం ఈ నెల 25వ తేదిన సమావేశం నిర్వహించనున్నట్టు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. మార్కండేయకాలనీ శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో రామగుండం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ భవి ష్యత్తు కార్యచరణపై చర్చించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని మాజీ జడ్పీటీసిలు, మాజీ ఎంపిపిలు, ఎంపీటీసీలు, మాజీ కార్పోరేటర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్స్, మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు, ఫ్యాక్స్ కమిటి సభ్యులు, మండల పట్టణ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు హాజరు కావాలని కోరారు.

## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

పెద్ద కొడప్గల్ (జనంసాక్షి): మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన గురుకులాల 5వ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష కేంద్రా న్ని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలిం చారు. 476 మంది విద్యార్థులకు గాను 472 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు, నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ప్రిన్సిపల్ సునీత తెలిపారు. విద్యార్థులు ఎలాంటి మాస్ కాపీయింగ్ చేయకుండా కఠిన నిబంధనలు అమలు పరిచినట్లు తెలిపారు.





## కత్తెరసాల మల్లన్న స్వామి పట్నాలలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి,ఫిబ్రవరి 23(జనంసాక్షి) : ఓదెల మండలం కనగర్తి గ్రామంలో కతేరసాల మల్లన్న స్వామి ప ట్నాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆల యంలో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యాదవ సంఘం సభ్యులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న హరికృష్ణకు మా మద్దతు



పెద్దపల్లి,ఫిబ్రవరి 23(జనంసాక్షి) : పట్టమద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రసన్న హరికృష్ణకు మా మద్దతు ఇస్తున్నట్లు ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నారమళ్ళ విజయ్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రసన్న హరికృష్ణను గెలిపించాలని తెలిపారు. ప్రైవేట్ గురువులకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పిస్తామని ప్రసన్న హరి కృష్ణ హామీ ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు విజయ్ కుమార్ అన్నారు.ఈనెల 27 న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు గురువులందరూ, ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజయ్ కుమార్ కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేలు

పెద్దపల్లి: పట్టణంలోని అమర్చంద్ కళ్యాణ మండపంలో పెద్దపల్లి సాక్షి దినపత్రిక రిపోర్టర్ కీర్తి రమేష్ కూతురు రమ్యశ్రీ బిసతీష్ వివాహ వేడుకల్లో పాల్గొ మరియు,కరీంనగర్ వసుధ కన్వెన్షన్ లో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పురుమల్ల శ్రీనివాస్ పుత్రుడు హరీష్ – సుమలతవివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్,పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మరియు పలు పత్రికల ప్రతినిధులు, పలువురు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.



## ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



కథలాపూర్ (జనంసాక్షి):జగిత్యాల జిల్లా కథలా పూర్ మండల భూషన్ రావు పేట్ గ్రామంలో ఈరోజు శ్రీ దుర్గా దేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.అన్నప్రాసదా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి సతీమణి సరోజ దంపతులు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ సభ్యులను లోక బాపు రెడ్డి వారి సతీమణి సరోజనను సత్కరించి దుర్గాదేవి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. అనంతరం లోక బాపు రెడ్డి గారు దుర్గాదేవి ఆలయ కమిటీ సభ్యులు అయిన ఉషాకోళ్ల ప్రభాకర్,గడ్డం లింగారెడ్డి,గుగులోవత్ రవి నాయక్, బెజ్జరాపు ప్రవీణ్ గారిని కాలవతో సత్కరించడం జరిగింది.మండల మాజీ రైతు సమితి సభ్యులు బద్ధం మహేందర్,లోక శేషిందర్ రెడ్డి,గడ్డం శేఖర్, గడ్డం దులూర్ శేఖర్ రెడ్డి, పుంద్ర జనార్దన్ రెడ్డి, పురుకుటపు గంగారెడ్డి, జావిడి తిరుపతి రెడ్డి, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## అక్షరమే ప్రసన్న హరికృష్ణ ఆయుధం

ప్రచారానికి రావడాన్ని ఆయన ఏద్దేవ చేసారు. విద్యారంగాన్ని కార్పోరేటర్ వ్యక్తుల చేతుల్లో పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాశాఖకు మంత్రి కూడ లేకపోవడాన్ని ఆయన విమర్శించారు. విద్యావ్యవస్థలు బాగుపడాలంటే ప్రతి వ్యక్తిలో అ తపన ఉండాలి. ఆస్తులను కాపాడు కునేందుకు రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు పట్టభద్రుల సమస్యలను గాలికి వదిలేసి తమ ఆస్తులు కాపాడుకుంటు విద్యారంగాన్ని వ్యాపార రంగంగా, ఆదాయ వనరులుగా మార్చుకుంటారన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. సమస్యలను ప్రశ్నిస్తు, వాటి పరిష్కాం నికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటా ఇస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ సింహ గర్జనలో బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, బీసీ కమిషన్ మాజీ చైర్మెన్ వకుళాభరణం కృష్ణమోహన్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు జాజుల శ్రీనివాస్, రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవి, నాయకులు విక్రమ్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐఎఫ్టీయూ మహాసభలు ప్రారంభం..

ఒక్కొక్కకటిగా హరించవేయబడుతున్నాయన్నారు. సింగ రేణిలో ఎన్నో త్యాగాలు చేసిన అమరవీరులకు జోహార్లు అర్పించారు.44 కార్మిక చట్టాలను రద్దుచేసి,4 కోడ్లుగా చేయడం కార్మిక వర్గాన్ని వంచించడమే.

## మంత్రపురిలో మంత్రముగ్ధం.. పంచ శివాలయాలు

ఈ ఆలయంలో మరొక ప్రత్యేకత సంతరించుకుంది. ఆలయ ముఖద్వారంలో ప్రవేశించగానే మొదట లింగ రూపంగా దక్షిణామూర్తి దర్శనమిస్తారు. అనంతరం భిక్షేశ్వర స్వామి, అన్నపూర్ణ అమ్మ వారు, నందీశ్వరుడు కొలువుతీరి ఉండడం విశేషం. గర్భగుడిలో ఎంతో పెద్దదిగా పశ్చిమ ముఖంగా శ్రీ భిక్షేశ్వర స్వామి కొలువు తీరి భక్తులకు దర్శనమిస్తుంటారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు వంటి ఎందరో ప్రముఖులు ఈ ఆలయంలోని శ్రీ భిశ్వేశ్వర స్వామిని దర్శించుకుని పునీతులయ్యారు. ఈ సందర్భంగా చాగంటి తన అనేక ప్రవచనాల్లో ఈ ఆలయ ప్రాముఖ్యతను తెలుపుతూ ఎంతో మహిమాన్వితం కలిగిన ఈ ఆలయాన్ని భక్తులు దర్శించుకుంటే వారి జన్మ సార్థకం అవుతుందని తెలిపారు. శివరాత్రి పర్వదినం రోజున అర్ధరాత్రి నిషిదళం పెట్టడానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారికి “నిషి” దలాన్ని సమర్పిస్తుంటారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఈ ఆలయంలో అర్ధరాత్రి 12 గంటలకు నిషిదలాన్ని సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. శివునికి పంచ ముఖాలు ఉన్నట్లు మంథనిలో కూడా పంచ శివాలయాలు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. ప్రతి సోమవారం ఈ ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహిస్తారు. శ్రీ ఓంకారేశ్వర స్వామి, శ్రీ బిగ్తేశ్వర స్వామి, గోదావరి నది తీరంలో గల శ్రీ గౌతమేశ్వర స్వామి, శ్రీ శిలేశ్వర – శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయాల్లో నిత్యం పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు.

జనంసాక్షి

# ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయండి..

**శివరాత్రి పండుగకు పుణ్య స్నానాలకు ఇబ్బందులు తొలగించండి**

**సిపిఐ జిల్లా పూర్వకార్యదర్శి గౌతం గోవర్ధన్ డిమాండ్..**



**గోదావరిఖని, జనంసాక్షి:**గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత సమీపంలో ఉన్న గోదావరినదిలో చుక్కనీరు లేదని, పూర్తిగా నది ఎండి పోయిందని, శివరాత్రి పండుగకు పుణ్య స్నానాలు చేసేందుకు వెళ్ళే భక్తులు ఇబ్బంది పడె అవకాశం ఉందని, ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి తాత్కాలికంగా నీటిని విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కృషి చేయాలని సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నెల 26న శివరాత్రి పండుగ సందర్భంగా చాలా మంది భక్తులు నదిలో పుణ్యస్నానాలు ఆచరించి సమీపంలో ఉన్న దేవాలయాల్లో పూజలు చేసి ఉప వాసం, జాగరణ చేస్తారని ఆయన పేర్కొన్నారు, భక్తుల సౌకర్యార్థం వారి మనోభావాలు దెబ్బతిన కుండా గోదావరిన దిలోకి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# చెత్త కుప్పలను తొలగించండి..

**సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రమేశ్‌కుమార్**

**గోదావరిఖని, జనంసాక్షి:**

సింగరేణి ఆర్‌జీ-వన్ ఏరియాలోని జిడికె వన్ ఇంక్లయిన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డుకు ఇరు వైపుల చెత్తకుప్పలు ఉన్నాయని, వాటిని తొలగించే విధంగా ఆర్జీ-వన్ యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్‌కుమార్ ఒక ప్రకటనలో అధికారులను కోరారు. గత కొన్ని నెలలుగా ఇక్కడ డంప్ చేసిన చెత్తకుప్పలను తొలగించడం లేదని, అదేవిధంగా చికెన్ వ్యర్థాలు చెత్తకుప్పలపై పోయడంతో ఈ రోడ్డు మీదుగా వెళ్లే వాహనదారులు, ప్రజలు దుర్వాసనతో తో ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. సింగరేణి ఆర్జీ-వన్ అధికారులు స్పందించి వన్ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు ప్రక్కన ఉన్న చెత్త కుప్పలను తొలగించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.



# బిజెపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

**రామగుండం బీజేపీ ఇంచార్జీ కందుల సంధ్యారాణి**



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను మరచిపోయిందని ఇలాంటి క్రమంలో మళ్లీ నమ్మి గెలిపిస్తే ఇలా హామీలు నెరవేరుస్తారని రామగుండం బీజేపీ ఇంచార్జీ కందుల సంధ్యారాణి ప్రశ్నించారు. ఆదివారం కాలనీలో అబ్దుల్ కలాం క్రీడా మైదానంలో వాకింగ్ చేస్తున్న పలువురి కలుసుకుని బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ... బీజేపీ అభ్యర్థుల గెలుపు మాత్రమే ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయగలదని స్పష్టం చేశారు. అభివృద్ధి, పారదర్శక పాలన, యువత భవిష్యత్తు దృష్ట్యా ప్రతి ఓటు విలువైనదని, అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని బీజేపీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని విద్యార్థులు, ఉపాధి ఆశించే యువత, ఉద్యోగులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిందన్నారు. బీజేపీ అభ్యర్థుల గెలుపుతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందనీ, అందరూ సంఘటితంగా ఉంటూ బీజేపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27వ తేదీన జరిగే ఎన్నికలలో ఉమ్మడి కరీంనగర్-ఆదిలాబాద్-మెదక్ నిజామాబాద్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డినీ ఉమ్మడి కరీంనగర్-ఆదిలాబాద్-మెదక్ నిజామాబాద్ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ గురించి మాట్లాడే నైతికహక్కు బిజెపికి లేదు

**ముస్తాబాద్ ఫిబ్రవరి (జనంసాక్షి):** కేసీఆర్ గురించి మాట్లాడే నైతికహక్కు బిజెపికి లేదని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. బీఆర్ఎస్ మండల కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు శీలం స్వామి మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కేసీఆర్,కేటీఆర్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండించారు. మొన్నటి బడ్జెట్లో ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి రాష్ట్రానికి చిల్లి గవ్వ తీసుకొచ్చే చాత కాలేదని, జాతీయస్థాయిలో వారి పదవుల కొరకు పాకులాడే మీకు ప్రాంత అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని మీకు బీఆర్ఎస్ పార్టీని గానీ నాయకత్వంపై గాని మాట్లాడే నైతిక హక్కు లేదనన్నారు. రైతన్నలు ఇబ్బందులు పడుతునాన కాంగ్రెస్ ఇంచార్జి మండలాలు తిరుక్కుంటూ ఊపదంపుడు ఉపన్యాసాలు తప్ప మల్లన్న సాగర్ కు పోయి అవసరానికి తగ్గట్టుగా నీళుతీసుకొచ్చి చెరువులు, కుంటలు నింపేది లేదని, రైతులను కాపాడేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.సర్వర్ పాషా, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ నాయకులు తాళ్ల రాజు, అన్వర్, కంచం నర్సింలు, దోరగోళ్ల బాలయ్య, బండి ఎల్లం, ఎండి.జహంగీర్, పల్లె సత్యం గౌడ్, వెంకటేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



**శ్రీచైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా 'ఫ్యామిలీ బ్లూమ్'**

**గోదావరిఖని, జనంసాక్షి:**స్థానిక చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఫ్యామిలీ బ్లూమ్స్ అనే అంశంపై అంగరంగ వైభవంగా పాఠశాల విద్యార్థులతో వారి తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమాన్ని జరిపి, తల్లిదండ్రుల ఆశీర్వచనం తీసుకున్నారు. ముఖ్యఅతిథులుగా ఏసిపి చల్లా ప్రతాప్, చల్లా ప్రవీణ్, కొండపర్తి సంజీవ్ మాట్లాడుతూ, ఫ్యామిలీ బ్లూమ్ అనే కార్యక్రమం భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని, సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా శ్రీ చైతన్య యాజ మాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో అటు విద్యను అందించడంతోపాటుగా, ఇటు నైతిక మానవ విలువలను విద్యార్థులలో అలవ రచడం శ్రీచైతన్య పాఠశాలల ప్రధాన ఉద్దేశం అని అన్నారు. తదనంతరం విద్యార్థులు తమ తమ తల్లిదండ్రులకు పాద పూజ చేసి, వారి ఆశీర్వాదము తీసుకొని, వారికి బహుమతులు ప్రదానం చేసి,తల్లిదండ్రుల ప్రాధాన్యతని ఉపన్యాసాలు, పాటల రూపంలో తమ ప్రేమని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, పాఠశాల డీన్ శ్యాంసుందర్, సి-బ్యాచ్ ఇంచార్జ్ కిరణ్, ఇంచార్జీలు స్రవంతి, తస్లీమ్, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నరేందర్ రెడ్డి కి మద్దతు ప్రకటించండి

**గ్రంధాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు**

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 23(జనంసాక్షి) :** ఈనెల 27న జరగనున్న కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆల్ఫోర్స్ అధినేత,నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఆదివారం మండలంలోని గర్రెపల్లి గ్రామంలో జిల్లా గ్రంధాలయ సమస్త చైర్మన్ ఇంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ కల్లేపల్లి జానీ, తదితరులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావంతుడు ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్ని వర్గాలకు ఆపదలో ఉండే వ్యక్తి అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను గుర్తించి పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నరేందర్ రెడ్డి విద్యాసంస్థల పేరుతో ఎంతోమంది నిరుపేదలకు సేవలను అందిస్తున్నారని స్పష్టం చేశారు. అలాంటి వ్యక్తి ఎమ్మెల్సీ విజయం సాధిస్తే అన్ని వర్గాలకు,నిరుద్యోగులకు న్యాయం జరుగుతున్నది పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, కొమురవెల్లి చక్రధర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి ని గెలిపించండి

**సీనియర్ కాంగ్రెస్ నేత అమిరి శెట్టి రాజలింగం**



సుల్తానాబాద్,ఫిబ్రవరి 23(జనంసాక్షి) : ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదివారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత అమిరి శెట్టి రాజలింగం మాజీ వార్డు సభ్యులు సీనియర్ నేత అమిరి శెట్టి తిరుపతి కోరారు. పట్టభద్రుల కరీంనగర్,ఆదిలాబాద్,నిజాంబాద్,మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత విద్యావంతులు ,సామాజిక వేత్త సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్నారని అలాంటి వ్యక్తిని బలపరిచి భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు స్పష్టం చేశారు. నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బలపరచాలని వారు కోరారు.

# ప్రసన్న హరికృష్ణ ని భారీ మెజార్టీతో గెలిపించాలి

**కొత్మీర్ కార్ వినయ్ కుమార్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 (జనంసాక్షి):ప్రసన్న హరికృష్ణని భారీ మెజారిటీతో గెలిపించాలని విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కార్ వినయ్ కుమార్ పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం విద్యార్థి సేన ఆధ్వర్యంలో అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్,మెదక్ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున విస్తరంగా ప్రచారం విద్యావేత్త, మేధావి, సమాజం పట్ల అవగాహన ఉన్న వ్యక్తి కార్పొరేట్ మరియు కామన్ మ్యాన్ కి జరుగుతున్న పోరాటంలో పట్టభద్రులు అందరు ఏకమై నిరుద్యోగ సమస్యలు తెలిసిన వ్యక్తి తన 19 సంవత్సరాల సర్వీస్ ను వదులుకొని తెలంగాణ సమాజం కోసం యువత కోసం ముందుకు వస్తున్నటువంటి డాక్టర్ ప్రసన్న హరి కృష్ణని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు సతీష్, వంశీ, రాజు, రాహుల్, మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌తోనే సమస్యలు పరిష్కారం

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి**

**ముస్తాబాద్ ఫిబ్రవరి (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గూడూరు గ్రామాలలో ఆదివారం ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకుఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ చక్రధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెర్లమద్ది మాజీ సర్పంచ్ కిషన్ రావు, ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి, గూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు చాకలి బాబు, అలాగే చాకలి శ్రీను, చాకలి రమేష్, నర్సింలు, పుల్లూరి భీమయ్య, భాను, అనిల్, మధు, రాజు, పోతుగల్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేని రాజు, జిల్లా ఎన్నారై అధ్యక్షుడు తోట ధర్మేందర్, జంగ రాజు, బొబ్బిలి రాజశేఖర్, బోయనవీన్, పాకశ్రావణ్, బొబ్బిలినరసిం హులు, వంగపల్లి వెంకటేష్, మేడి స్వామి, ఆంజనేయులు, ప్రశాంత్ పాల్గొన్నారు



# సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా నేడు కరీంనగర్ కు సీఎం రేవంత్
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నుండి మెజారిటీ వచ్చేలా కృషి చేయాలి
- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్

**హుజురాబాద్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :**ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఓటరును ఓటు వేసేలా చూడాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పిలుపునిచ్చారు . ఆదివారం పట్టణం లోని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వొడితల ప్రణవ్ విలేకరుల సమావేశంలో మాటాడుతూ... పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నాలుగు జిల్లాలకు సంబందించిన ముఖ్యమైన ఎన్నిక అని, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మెజారిటీ ఇవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ బలోపేతం చేస్తే, బీజేపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ చేస్తూ నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. నిరుద్యోగులతో పాటు 317 జీవోలో ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీ విషయంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఉద్యోగ కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దిగా ఉందని,



ఇటీవల దావోస్ పర్యటనలో లక్షా 70 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని, దీని ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లబిస్తాయని తెలిపారు. సోమవారం జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ ఎన్నికలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి హుజురాబాద్ నుండి మెజారిటీ ఇచ్చి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభ ను వెలికితీయడం అభినందనీయం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :**విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం అభినందనీయమని ప్రముఖ న్యాయవాది కె సిద్ధిరాములు, కామారెడ్డి పట్టణ ఎస్సై బాల్ రెడ్డిలు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్షను ఆదివారం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ సాందీపని జూనియర్ కళాశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్ష ప్రశ్నాపత్రాన్ని ప్రముఖ న్యాయవాది కే సిద్ధ రాములు, పట్టణ ఎస్సై బాల్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించడం కోసం ఎస్ఎఫ్ఐ ఇలాంటి ప్రతిభా పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి ప్రతిభా పరీక్షలు వల్ల విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన ఎంతగానో పెరుగుతుందని, అభిప్రాయపడ్డారు అదేవిధంగా మొదటిసారి పదవ తరగతి విద్యార్థులు బోర్డ్ ఎగ్జామ్స్ రాయబోతున్నారు. కావున వాళ్లకి ఈ పరీక్ష రాయడం వల్ల అవగాహన పెరుగుతుందని అన్నారు. ఇలాంటి ప్రతిభా పరీక్షలు భవిష్యత్తులో ఎవరు నిర్వహించిన విద్యార్థులు పాల్గొవాలని కోరారు. అదేవిధంగా పరీక్షల పట్ల విద్యార్థులకు ఉన్న భయాందోళనలు ఇలాంటి పరీక్షల వల్ల వెళ్ళిపోతాయని కావున ఇలాంటి ప్రతిభా పరీక్షలను కచ్చితంగా విద్యార్థులు వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ అజయ్, ఎం అరుణ్, సాందీపని కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబా, ,రాజశేఖర్,ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్,నితిన్,మణికంత, ,శ్రీకాంత్, పాల్గొన్నారు.

# బీసీ కుల గణన చారిత్రాత్మక నిర్ణయం

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలి
- రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి

**మంథని, (జనంసాక్షి) :** బిసి కుల గణన చారిత్రాత్మక నిర్ణయం అని, దేశంలో మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్రం బిసి కుల గణన చేసి చూపించిందని తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మంథని నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ ఐత ప్రకాష్ రెడ్డి అన్నారు. బిసి కులగణనతో తెలంగాణ రాష్ట్రంలోని బీసీల అందరికీ రాజకీయపరంగా, విద్యాపరంగా, ఉద్యోగాలపరంగా, అన్ని రంగాల్లో అనేక అవకాశాలు చట్టబద్ధంగా రానున్నాయని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో పర్యటించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో వారి నివాసంలో ఏర్పాటు చేసిన కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి చూపించిందన్నారు. బిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలు కుమ్మక్కాయని అందుకే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ఆరోపించారు. కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజాంబాద్, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డిని పట్టభద్రులు ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అలాగే నరేందర్ రెడ్డి విద్యాసంస్థలను నెలకొల్పి నాణ్యమైన విద్యను అందించి ఎందరో విద్యార్థులను డాక్టర్లుగా,



ఇంజనీర్లుగా, లాయర్లుగా, తీర్చిదిద్దారని ప్రభుత్వంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే శాసన మండలిలో ప్రతి నిరుద్యోగి సమస్యలు నెరవేర్చడానికి ఆయన కృషి చేస్తారని అన్నారు. ముఖ్య కార్యకర్తల సమావేశానికి వచ్చిన రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డిని పలువురు కాంగ్రెస్ నాయకులు పార్టీ కండువాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు శశిభూషణ్ కాచే, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ అన్వర్, మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శులు రంగు సత్యనారాయణ, ఆడపు రమేష్, నాయకులు సయ్యద్ ఇక్బాల్ , శవ శంకర్, షీలారపు మల్లయ్య, అనవేన లక్ష్మీరాజం, కిషన్ రెడ్డి, గడప కృష్ణమూర్తి, దాసరి గట్టయ్య, ఎండి ముస్తాక్, అబ్దుల్ రఫీక్, పిల్లి శేఖర్, అంబీరు శ్రీనివాస్, కమ్మగోని మల్లయ్య, సాట్ల రాయమల్లు, గెల్లు లింగయ్య, బోనాల సత్యం, బుర్ర సత్యం, యూత్ కాంగ్రెస్ నాయకులు లల్లు మల్యాల మహేష్, పంజా సాయిరాం, సాట్ల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# శివదీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో నేడు నగర సంకీర్తన

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :**ఈ నెలలో రానున్న మహాశివరాత్రి సందర్భంగా నేడు శివదీక్ష సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు నగర సంకీర్తన చేస్తున్నట్లు ప్రస్తుతం రవీందర్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో శివదీక్ష తీసుకున్న శివ స్వాములు, భక్తులు నేడు ఉదయం 8 గంటలకు భీమేశ్వర ఆలయం నుండి పట్టణ పురవీధుల గుండా నటరాజ స్వామి విగ్రహం వరకు నగర సంకీర్తన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. శివ దీక్ష పరులు భక్తులు పట్టణ ప్రజలు నగర సంకీర్తనలు పాల్గొనాలన్నారు.ఆయన వెంట ట్రస్టు గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్, ట్రస్టు నిర్వాహకులు సామ వీర రమణయ్య, రాపల్లి శ్రీధర్, గుంటి కనకయ్య పాల్గొన్నారు.



# ఇవేం ఫోన్లు రా బాబోయ్

- తలలు పట్టుకుంటున్న ఎమ్మెల్సీ ఓటర్లు



**గంభీరావుపేట, ఫిబ్రవరి 23 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని వివిధ గ్రామాలతో పాటు, మండలంలో ఉన్న ఎమ్మెల్సీ ఓటర్లు, ఇవేం ఫోన్లు రా బాబోయ్ అని తలలు పట్టుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలకు మెదక్, అదిలాబాద్, నిజాంబాద్, కరీంనగర్, సంబంధించిన ఎమ్మెల్సీ అభ్యర్థి,పోటీలకు గాను గంటకు ఒకసారి ఫోన్ చేస్తూ మా అభ్యర్థికి ఓటేయండి అని . రోజుకు పదిసార్లు ఫోన్లు రావడంపై ఓటర్లు తలలు పట్టుకుంటున్నారు. స్వయంగా అభ్యర్థి వచ్చి ఓట్లు అడగాలి, కానీ ఫోన్లో లో ఇదేం తలకాయ నొప్పి మారిపోయింది అని ఓటర్లు వాపోతున్నారు. శనిగారపు నరేష్ కు ఎమ్మెల్సీ ఓటు హక్కు ఉన్నది, రోజుకు పదిసార్లు ఫోన్ వస్తున్నాయంటూ ఇవేం ఫోన్లు రా బాబోయ్, స్వయంగా అభ్యర్థి అచ్చి ఓటు అడగాలని ఫోన్ లో ఇబ్బందికరంగా అవుతుందని చెప్పారు.

# బాధితులకు ఎమ్మెల్యే ఆదేశానుసారం ఆర్థిక సాయం అందజేత



**నాగిరెడ్డిపేట,ఫిబ్రవరి 23 (జనంసాక్షి)** :మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన పుల్ల మణెమ్మ నివాసపు పూరి గుడిసె ప్రమాదవశాత్తు మొన్న అర్ధరాత్రి దగ్ధమై 8 లక్షలు నష్టం వాటిల్లగా దానితో గ్రామ కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లారు.దానితో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు స్పందించి తనవంతు భాగంగా ఆర్థిక సాయం అందజేయాలని తెలపడంతో నాగిరెడ్డిపేట గ్రామ మాజీ సర్పంచ్ భారత్ గ్యాస్ ప్రొప్రైటర్ విట్టల్ రెడ్డి,గ్రామ,మండల కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రేపు వచ్చే ఇందిరమ్మ ఇండ్లలో మొదటి విడతలో బాధితురాలు పుల్ల మన్నెమ్మకు ఇల్లు వచ్చే విధంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుతో మాట్లాడుతామని అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని ఓదార్చి ధైర్యం నింపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ భారత్ గ్యాస్ ప్రొప్రైటర్ విట్టల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ ఠాగూర్,మండల మైనార్టీ అధ్యక్షులుహిమాం,సీనియర్ నాయకులు సుధాకర్,శ్రీనివాస్ రెడ్డి,వెంకటి,నారాయణరెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# శివరాత్రి సందర్భంగా ముందస్తు బోనాల పండుగ



**గంభీరావుపేట ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** గంభీరావుపేట మండల కేంద్రంలో శివరాత్రి సందర్భంగా, కుల దైవమైనటువంటి ఊరి దేవతలకు ముందస్తు బోనాలు ఆనవాయితీగా మాల సంఘ కులస్తులు, ఆరాధ్య దైవమైనటువంటి ఊరి పోచమ్మలకు, బోనాలు తీయడం జరిగింది.

## అల్మాస్‌పూర్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 23, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామంలో ఆదివారం రోజున 2002-2003కు చెందిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, అంజల్‌రెడ్డి, జోష్ణలు పాల్గొనగా వారికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 22 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివి ఉపాధ్యాయులను మరిచిపోకుండా సమ్మేళనం నిర్వహించి సన్మానం చేయడం గురుభక్తికి నిదర్శనం అన్నారు. విద్యార్థులందరు పదవ తరగతి కలిసి చదివి ఒక్కరినోక్కరు మరిచిపోకుండా సమ్మేళనం నిర్వహించడంతో పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అరుంధతి, మాధశి, హరిత, శిరిష, దేవరాజు, రామకృష్ణ, రవి, శ్రీనివాస్‌రెడ్డి, రుకాశీ, రాములు, షాదుల్ల, బాపురెడ్డి, కృష్ణలు పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం విజయవంతం చేశారు.

## స్వీపర్ అండ్ స్కావెంజర్ జీతాలు చెల్లించండి

- జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ యాదవ్




**గంభీరావుపేట ఫిబ్రవరి 23 (జనంసాక్షి):** ఆదివారం రోజు మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల, స్వీపర్ అండ్ స్కావెంజర్ సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ, స్వీపర్ మరియు స్కావెంజర్ ల 7 నెలల జీతాలు రాలేదు వెంటనే జీతాలు చెల్లించాలని, అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకోవాల్సిన పరిస్థితి దాపరించిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఏర్పడిన తర్వాత జీతాలు రాక ఏడు నెలలు కావస్తున్నా, కలెక్టర్ కార్యాలయం ముందు రెండుసార్లు ధర్నా నిర్వహించడం జరిగింది. డిపిఓ కి వినతి పత్రం సమర్పించారు. అయినా సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా జీతాలు చెల్లించండి అని డిమాండ్ చేశారు, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విధులు బందు చేసి సమ్మెకు వెళ్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సునీత, దేవయ్య లచావ, వనిత, వెంకటేష్, దేవయ్య మల్లయ్య, నరసవ్వ, రాజేశ్వరి, కొమరవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ప్రచారంలో పోచారం కాంగ్రెస్ నాయకులు



**నాగిరెడ్డిపేట,ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** ఉమ్మడి నిజామాబాద్,మెదక్, కరీంనగర్,ఆదిలాబాద్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం మండలంలోని పోచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసురెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ పట్టభద్రులను ఉపాధ్యాయులను ఓటు వేసి భారీ మెజార్టీ గెలిపించాలని వేడుకున్నారు. ముఖ్యఅతిథిగా ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి పాల్గొని గ్రామ కాంగ్రెస్ నాయకులతో కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసురెడ్డి,గ్రామ అధ్యక్షులు వేముల కిరణ్, యూత్ అధ్యక్షులు ఆసిఫ్,నాయకులు మేకల రమేష్ పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

- గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతం



**పిట్లం,ఫిబ్రవరి22,(జనంసాక్షి)** తెలంగాణ సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్ష మండల కేంద్రంలో గల మహాత్మా జ్యోతి రావ్ పూలే పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. ఆరవ తరగతి నుండి 9వ తరగతి కోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కోపిశెట్టి తనిఖీ చేశారు. అనంతరం ప్రవేశ పరీక్షకు ఎంత మంది హాజరైయ్యారు అని అడిగి తెలుసుకున్నారు. పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలని సిబ్బందిని కోరారు.

## శుభకార్యానికి హాజరైన బాల్కొండ ఇన్చార్జ్ సునీల్ రెడ్డి



**రుద్రంగి, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** రుద్రంగి మండలం మానాల గ్రామంలో రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమ్ జలపతి సోదరి శివ స్వాములకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయగా ఇట్టి శుభకార్యానికి బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జి సునీల్ రెడ్డి హాజరై శివ స్వాములకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌తో పాటు శివ స్వాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపించండి

- జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి



**గంభీరావుపేట,(జనంసాక్షి):** మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘంలో నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు, రెడ్డబోయిన గోపినీ సన్మానించారు. నూతనంగా జిల్లా అధ్యక్షుని ఎన్నికైనందుకు, భారతీయ జనతా పార్టీ తరఫున గంబీరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. గోపి మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్కా కొమరయ్యను గెలిపించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఓటు హక్కు ఉన్న పట్టా బద్రులు హాజరైనారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, గంట అశోక్, దేవసాని కృష్ణ, కృష్ణ కాంత్ యాదవ్, రాజిరెడ్డి, లక్ష్మం పురం రాజు, రవి, కిషన్ రావు, డాక్టర్ సత్యనారాయణ, నర్సింలు, రాకేష్, పూల్యానాయక్, శేఖర్, హరీష్, ఎమ్మెల్సీ ఓటర్లు పట్టభద్రులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ తండ్రి అనారోగ్యంతో బాధపడుతుండగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. అలాగే మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ తండ్రి ఇటీవల మరణించగా వారి దశ దిన కార్యక్రమములో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## గుండె ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో రక్తదానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 23 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో టేక్రియాల్ గ్రామానికి చెందిన లక్ష్మీకి గుండె ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అంకం బాలకిషన్ 8వ సారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ గతములో గర్భిణీ మహిళలకు,తలసేమియా చిన్నారుల కోసం రక్తదాత బాలకిషన్ రక్తదానం చేయడం జరిగిందనీ,నిస్వార్థ సేవలు రక్తదాతలని అని అన్నారు. సకాలంలో రక్తాన్ని అందజేసిన బాలకిషన్ కు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.

## నరేందర్ రెడ్డికి మా మద్దతు

- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలిని ఆదేశాల మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డికి పూర్తి మద్దతు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బడుగు,బలహీన వర్గాల ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి మద్దతు ప్రకటించడం జరిగిందని. ఇందులో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బొంద రాజ్ కుమార్ ,రాష్ట్ర కార్యదర్శి చెవ్వ లింగం,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మడి స్వామి, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు కొమ్ము కుమార్, బట్టెంకి బలరాం, రాగుల రమేష్, అశోక్,దేవరాజ్, రెడ్యానాయక్, పాల్గొన్నారు.

## గురుకుల సంక్షేమ పాఠశాలలో ప్రశాంతంగా పరీక్షల నిర్వహణ

- ప్రిన్సిపాల్ సృజన



**గంభీరావుపేట, ఫిబ్రవరి 23 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని నర్మలలోని గురుకుల సంక్షేమ పాఠశాలలో ప్రవేశానికి ఐదో తరగతి నుండి 9వ తరగతి వరకు పరీక్షలు నిర్వహించారు. ఇందులో 590 మంది విద్యార్థి దరఖాస్తు చేసుకోగా హాజరైన వారు, 561 విద్యార్థులు పరీక్ష రాశారు 29 మంది హాజరు పరీక్షకు హాజరు కాలేదని ప్రిన్సిపాల్ సృజన తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించమని చెప్పారు.

## శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు

- మూడురోజుల పాటు జాతర



**పిట్లం,ఫిబ్రవరి22,(జనంసాక్షి) :** మండల పరిధిలోని రాజన్న కుంట శివాలయం శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు అయినట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన శివదీక్షా స్వాముల ఇరుముడి కార్యక్రమం,26వ తేది మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో అభిషేకాలు,27న అగ్నిగుండం, మధ్యాహ్నం మహా అన్నప్రసాద వితరణ, 28నబద్ధి పోచమ్మకు బోనాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు,శివదీక్షా స్వాములు తెలిపారు.

## పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తే ఊరుకోం

- విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిన్న రాజులు



**పిట్లం,ఫిబ్రవరి22,(జనంసాక్షి) :** మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్,కరీంనగర్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్న మైల్‌ను పట్టభద్రులు భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ న్యూస్ టుడే పత్రికలో అవాస్తవ వార్త రాయడం వల్ల,పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగింది అని,అట్టి పత్రికపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాము,జుక్కల్ ప్రభారి రవికుమార్ గౌడ్,జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు అశోక్ రాజ్, పిట్లం మండల అధ్యక్షుడు అభినయ్ రెడ్డి, మద్నూర్ మండల అధ్యక్షుడు తుకారాం,రాష్ట్ర మాజీ కౌన్సిల్ ప్రసంగీత్,ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.